నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com

ఎన్టీఆర్ డిగ్రీ కళాశాలలో ..
స్కిల్‌డెవలప్మెంట్ కోర్సుకు ప్రభుత్వం ఆమోదం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ కోర్స్ కు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సివిల్స్ ఫౌండేషన్ కోర్సులో భాగంగా రెండవ బ్యాచ్ లో స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన 180 మంది విద్యార్థుల జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా పేపర్ చదవడం నేర్చుకోవాలని, పేపర్ లోని ఆర్టికల్స్ కట్ చేసి పెట్టుకోండి.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే అనేక కార్యక్రమాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. రెఫరెన్స్ బుక్స్‌ను మూడు లేదా నాలుగు సంవత్సరాల పాటు ఇలాగే చదివితే మీరు అనుకున్న ఐఏఎస్, ఐపీఎస్, ప్రొఫెసర్, టీచర్ ,కానిస్టేబుల్ వంటి ఎన్నో పోటీ పరీక్షలలో పాల్గొని ఉద్యోగాలు సాధిస్తారని అన్నారు. కళాశాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కోర్సుకు ప్రభుత్వం ఆమోదం తెలపడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. బీసీ స్టడీ సర్కిల్ నిర్వహించే సివిల్స్ ఫౌండేషన్ కోర్సు రెండవ బ్యాచ్కి చెందిన స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా ఎంపికైన180 మంది విద్యార్థుల జాబిత లో ఉన్న వారందరూ లక్ష్యం సాధించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్‌పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్,మద్దిలేటి, అనిత పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండలంలోని పెద్దరేవెల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో బుధవారం స్వయం పరిపాలన దినోత్సవంను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు.విద్యార్థులే ఉపాధ్యా యులుగా వ్యవహరించి తోటి విద్యార్థినీ, విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవోగా,హెచ్‌ఎంగా, ఉపాధ్యాయులుగా, స్వీపర్‌గా, అటెండర్లుగా విద్యార్థులు విధులు నిర్వహించారు.

జీ.పీ మల్టీపర్పస్ కార్మికుడి..
కుటుంబాన్ని ఆదుకోవాలి : సీఐటీయూ



నవతెలంగాణ - హన్వాడ

మండలంలోని టంకర గ్రామంలో గ్రామపంచాయతీ కార్మికుడు బుధవారం మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. టంకర గ్రామానికి చెందిన సాయన్న ఏధావిధిగా పనులు ముగించుకొని ఇంటికి వచ్చిన సాయన్న కుప్ప కూలిపోయాడు. చుట్టప్రక్కల వారు వచ్చి చూసేసరికి అప్పటికే మృతి చెందాడు. ఈ సందర్భంగా మల్టీ పర్పస్ వర్కర్ జిల్లా కమిటీ అధ్యక్షకార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన సాయన్న మరణం ఆ కుటుంబానికి తీరని లోటు అని,ఆ కుటుంబం దిక్కు లేనిదయ్యిందని అన్నారు. బాధిత కుటుంబానికి రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఆయన భార్యకు గ్రామ పంచాయతీ కార్మికురాలుగా విధులలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అనేక మంది గ్రామ పంచాయతీ వర్కర్స్ ప్రమాదల వల్ల తదితర అనారోగ్య కారణాల వల్ల చనిపోతున్నా ప్రభుత్వం జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దళిత కుటుంబాలకు చెందిన వారు గ్రామ పంచాయతీలో ఎక్కువ గా పని చేస్తున్నారని అన్నారు . వారికీ రూ.10లక్షల నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారికి విజ్ఞప్తి చేశారు.

పరీక్ష ప్యాడ్లు,పెన్నుల పంపిణీ



నవతెలంగాణ - నవాబ్ పేట

మండలంలోని యన్మన్‌గండ్ల జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు గోనయో ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం పరీక్ష ప్యాడ్స్ ,పెన్స్ పంపిణీ చేశారు. మీలాంటి యువత ఇలాగే నిరంతరం సమాజం కొరకు పాటుపడుతున్నందున అందర్నీ అభినందించారు. అలాగే సమాజంలో అనేక చైతన్యవంతమైన కార్యక్రమాలు చేస్తున్న గోనయో బృందాన్ని చదువుతున్న పిల్లల్ని ప్రోత్సహిస్తూ, అలాగే విద్యార్థుల భవిష్యత్‌ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోనయో సభ్యులు హన్మగళ్ల బాల్ రాజు, రవీందర్, శ్రీధర్, ఆకాష్ ,హర్ష సాయి, చింటూ సిద్దు,వినయ్, వినోద్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే కేంద్రప్రభుత్వ లక్ష్యం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి



నవ తెలంగాణ - మిడ్జిల్

గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను మండల అధ్యక్షులు నరేష్ నాయకతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్య క్షులు మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా గ్రా మాల అభివృద్ధే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుం ద న్నారు. పాలమూరు ఎంపీ డీకే అరుణ గ్రామాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రాజేశ్వర్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి , అసెంబ్లీ కో కన్వీనర్ సమల నరసింహులు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు చిర్రా శేఖర్ రెడ్డి,ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు ఆంజనే యులు, భీమయ్య, ఆంజనేయులు విష్ణు నాయక్, బాలరాజు,చెన్నయ్య, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రేమ్‌కుమార్ జన్మదినం

నవతెలంగాణ- నవాబ్ పేట

కాంగ్రెస్ పార్టీ మండల యువ నాయకులు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ఎల్. ప్రేమ్ కుమార్ నాయక్ జన్మదిన వేడుకలను ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీసు జడ్చర్లలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గ ఎంఎల్ఏ జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రేమ్ కుమార్‌కు శాలువాతో సన్మానించి,కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.



స్టేట్ హోంను పరిశీలించిన కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్టేట్ హోం ఆవరణలోని శిశుగృహనుకలెక్టర్ విజయేందిర బోయి సందర్శించారు. శిశుగృహ చిన్నారులను ఆహ్లాదకర వాతావరణంలో పెంచేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శిశుగృహలో వేస్తున్న పెయింటింగ్, చిన్నారుల కోసం నూతనంగా నిర్మిస్తున్న పార్కు, ఆట వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిశు గృహ చిన్నారులకు ఉపయోగపడేలా చిత్రాలు వేయాలని సూచించారు. ప్రతిరోజు పిల్లలని పార్కులో ఆడించాలని తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు.అనంతరం నూతనంగా నిర్మిస్తున్న చిల్డ్రన్ హెూమ్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనులు వేగంగా నాణ్యవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూ జరీనా బేగం, సీడీపీఓ శైలజ శ్రీ, డీసీపీఓ నర్మద తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) బస్తిబాట

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి ఎ. రాములు

నవ తెలంగాణ - మహ బూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) బస్తిబాట పట్టానున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ. రాములు. జిల్లా కమిటీ సభ్యులు కడియాల మెహన్‌లు పేర్కొ న్నారు. బుధవారం మహబూబ్ నగర్ మండల్ మాచన్ పల్లి గ్రామంలో నిర్వహిచిన అ పార్టీ రూరల్ మండల్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతితులుగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాటాలకు ప్రజలను సిద్ధం చేస్తామని అన్నారు. కార్పొరేట్ సెక్తులను కాపాడు కునేందుకు కేంద్ర బడ్జెట్ వారికే అనుకూలంగా ప్రవేశపెట్టి పేదలకు మాత్రం మొండిచేయి చూయి ంచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అసంపూర్తిగా అమలు చేస్తుందని అన్నారు. గ్రామల్లో ఇంతవరకు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, అన్ని రకాల పింఛన్‌లను ఇంత వరకు ఇవ్వలేదని అన్నారు. రైతు భరోసా అసంపూర్తిగానే వేశారని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు ఎంతమందికి వచ్చాయని గ్రామపంచాయతీ కార్యాలయంలో నోటిస్ వేయాలన్నారు. గృహ జ్యోతి పథకం అందరికీ వర్తింప చేయాలని అన్నారు. తమ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల మొత్తం గ్రామాల్లో ప్రజా సమస్యలు, స్థానిక సమస్యలు అధ్యయనం చేసి గ్రామ పంచాయతీ కార్యాల యం ఎదుట ఆందోళనలు, అనంతరం మండల కేంద్రాల్లో తహసీల్దార్ కార్యల యాల ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కడియాల మెహన్, మండలనాయకులు వీ. హన్మంతు, భగవంతు, లింగం గౌడ్,నర్సిములు, దున్న ఖాదర్, శివ లీలా, బాల కిష్టయ్యగౌడ్,వెంకటయ్య, ఈశ్వరమ్మ, చెన్నమ్మలు పాల్గొన్నారు.



ఇసుకపై నిషేధం ఎత్తివేసి..
ఫ్రీగా ఇసుక సరఫరా చేయాలి : సీఐటీయూ

- కలెక్టరేట్ ఎదుట భవన నిర్మాణ కార్మిక సంఘం ధర్నా



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భవన నిర్మాణ కార్మికులకు చేతినిండా ఉపాధి కోసం ఇసుకపై నిషేధం ఎత్తివేసి అవసరమైన ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం భవన నిర్మాణ కార్మిక సంఘం, సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోనెల రాములు, వరదగాలన్నలు మాట్లాడుతూ ఇసుక దొరకక భవన నిర్మాణ రంగంపై ఆధారపడి పనిచేస్తున్న 33 రకాల కార్మికులు ఉపాధి కోల్పోయి పనులు దొరకక వలసలు వెళుతున్నారని, నిర్మాణ రంగంలో భవనాలు తదితర నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోవడంతో తాపీ మేస్త్రీలు, ప్లంబర్లు, ఎలక్ట్రీషన్లు ,స్టోన్ కట్టర్స్ ,వెల్డర్స్, వడ్రంగులు ,స్లాబ్ మేస్త్రీలు, మిల్లర్లు, పెయింటర్లు ఉపాధి లేక కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులకు గురై ఉన్నారని, తక్షణమే ఆంధ్ర మాదిరిగా ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని, ఇసుక పై నిషేధం ఎత్తివేసి ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ టన్నెల్లో ఎస్ ఎల్ బీసీలో మరణించిన ఎనిమిది మంది కార్మికులకు కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని , వలస కార్మికులైన వారికి అన్ని రకాల సౌకర్యాలు కల్పించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. డీసీఎల్ జిల్లా లేబర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న వెల్ఫేర్ బోర్డు బీమా క్లెయిమ్ లను ప్రమాద, కాన్పు ,పెళ్లి, సాధారణ మరణ పెండింగ్ క్లెయిమ్‌లు తక్షణమే బీమా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావుని కలిసి వినతి పత్రం అందజేశారు . వా రం, 15 రోజుల్లో ఇసుక సమస్య పరిష్కారం అవుతుందని ,డీసీఎల్ తో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి పెండింగ్ క్లేంల సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బుడ్డన్నా ,కృష్ణయ్య, పడాల వెంకటయ్య, వరద లక్ష్మయ్య, నర్సింహులు ,మధు తదితరులు పాల్గొన్నారు .

మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నియోజకవర్గంలోని దివిటిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పడిన ప్రాథమిక మత్స్యకార సహకార సంఘం రిజిస్ట్రేషన్ పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలే కాదు పురుషులు కూడా పొదుపు సంఘాలు ఏర్పాటు చేసి ఆర్థికంగా ఎదగవచ్చునని ముదిరాజ్ సోదరులు పొదుపు సంఘం ఏర్పాటు చేసి నిరూపించారని అన్నారు. ముదిరాజ్ సోదరుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొదుపు సంఘాన్ని ప్రోత్సహించడం కోసం లక్ష రూపాయలు విరాళం అందిస్తున్నట్లు చెప్పారు. ముదిరాజ్ సంఘం కమ్యూనిటీ భవనాన్ని ముడానిధులతో నిర్మాణం చేస్తామని, అందుకోసం ఎస్టిమేషన్ తయారు చేసి ఇవ్వాలని ముదిరాజ్ సంఘం సభ్యులకు సూచించారు. రానున్న రోజుల్లో దివిటిపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. అందుకే ఈ గ్రామాన్ని మున్సిపల్ కార్పొరేషన్ లో చేర్చడం జరిగిందని , గ్రామ పంచాయతీ అభివృద్ధికి నిధులు అరకొరగా వస్తాయని, అదే కార్పోరేషన్ లో అయితే ప్రతి వార్డు కు అభివృద్ధి పనులకు కోటి రూపాయల వంకు వస్తాయని చెప్పారు. చెరువులను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, చెరువుల సంరక్షణ కోసం మైనర్ ఇరిగేషన్ శాఖ ద్వారా అత్యధిక సంఖ్యలో నిధులు తెచ్చి చెరువులు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. దివిటిపల్లిలో పేదవారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని , ప్రభుత్వం నుంచి సంవత్సరానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు కూడా వస్తాయని, రానున్న నాలుగు సంవత్సరాలలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇండ్లు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గంజి ఆంజనేయులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, అనుప ఆంజనేయులు, జె. చంద్రశేఖర్ , సిరిగిరి మురళీధర్, కోస్గి శివప్రసాద్ రెడ్డి, చర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా పగడ్బందీగా ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రారంభమైనట్లు ఇంటర్ విద్య అధికారిని కౌసర్ జహాన్ తెలిపారు. బుధవారం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలో భాగంగా రెండో లాంగ్వేజ్ తెలుగు, హిందీ, అరబిక్ ,సంస్కృతి పేపర్లకు పరీక్షలు జరిగినట్లు తెలిపారు. 20092 మంది విద్యార్థులు పరీక్షలు రాయలేదని, 1117 మంది విద్యార్థులు రాశారని మొత్తం 97% పరీక్షలకు హాజరైనట్లు ఆమె వెల్లడించింది.

ఎంపీకి వినతి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భూత్పూర్ మండలం హస్నాపూర్ గ్రామ శివారులోని వీరన్న చెరువులో భూములున్న రైతులకు ప్రత్యామ్నాయ భూములు కేటాయించి ఆదుకోవాలని గ్రామస్తులు బుధవారం ఎంపీ డీకే అరుణను కలిసి విన్నవించుకున్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ నుంచి వస్తున్న మురుగు నీటితో 100 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువులో ఎక్కువ మంది పేదలకు పట్టాలు ఉన్నాయని పేర్కొన్నారు. భూమిని నమ్ముకుని బతుకుతున్న తమకు ఇతర ప్రత్యామ్నాయ మార్గాల్లో న్యాయం చేయాలని విన్నవించుకున్నారు. కలుషిత నీటితో చుట్టూపక్కల బోరుబావుల నుంచి వచ్చే నీరు కూడా వ్యవసాయానికి పనికిరావడం లేదని పేర్కొన్నారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ - రాజాపూర్

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. బుధవారం రాజాపూర్ మండలంలోని రంగారెడ్డిగూడలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి భూమిపూజ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బాలానగర్

కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చేందుకు మోడల్‌గా నిర్మించేందుకు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. బాలానగర్ మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు మోడల్ ఇల్లు ఇల్లు కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంది రమ్మ ఇల్లు ఇలా నిర్మించుకోవాలని. అందుకే మండల కేంద్రంలో మోడల్ ఇల్లుని చూపించేందుకు త్వరలో పనులు జరుగుతాయని అన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ -2025 పోస్టర్‌లను పాలమూరు యూనివర్సిటీలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీ . ఎన్. శ్రీనివాస్ ,యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ చెన్నప్ప చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఎంవీస్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ , కె.పద్మావతి మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీలోపు 18 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు ఉన్న విద్యార్థులు, యువతీ, యువకులు యూత్ పార్లమెంట్‌లో పాల్గొనేందుకు మై భారత్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకొని ఒక నిమిషం వీడియోను అప్లోడ్ చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం ..



నవతెలంగాణ - నవాబ్‌పేట

నవాబుపేట మండలంలోని చౌడూరు గ్రామంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి సహకారంతో బుధవారం ఎస్సీ కాలనీలో ఐదు లక్షల నిధులతో అండర్ డ్రైనేజీ పనులను ప్రారం భించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డికి, మాజీ జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి దుశాంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకుల అమరేశ్వర్, చిన్నయ్య బిజ్జలి , గోపాల్ యా దవ్, చిన్నారి నరసింహులు, చాకలి సత్యం, యూ సుఫ్,హైమద్, కాంగ్రెస్‌నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది : పీఆర్‌టీయూ



నవతెలంగాణ - హన్వాడ

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనదని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి అన్నారు. టంకర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విజయ్ కుమార్ పదవీ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘన ంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడున్నర దశా బ్దాల పాటు ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దిన విజయ్‌కుమార్ జీవితాన్ని ఆదర్శం గా తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని,ఆయన దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి, మండల విద్యాధికారి గోపాల్ నాయక్ , కృష్ణారెడ్డి, సాయినాథ్ , గోపాల్ నాయక్, శ్రీహరి , నారాయ గౌడ్ , స్వామి , విజనందర్‌రెడ్డి, రేవతి పద్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ..
వ్యక్తి ప్రాణం తీసిన యువకుడు

నవతెలంగాణ - జడ్చర్ల

మద్యం మత్తులో యువకుడు ఓ వ్యక్తి ప్రాణం తీసిన ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాలలోకి వెళితే జడ్చర్ల పట్టణంలోని ఫ్లైఓవర్ దగ్గర గల బీ.ఆర్.రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ పైన కొంతకాలం నుంచి బీహార్ కు చెందిన కూలీలు అద్దెకు ఉంటున్నారు. వారు పెద్దపల్లి దగ్గరలోని వర్చు కెమికల్ కంపెనీలో కూలీలుగా పనిచేస్తున్నారు. వీరంతా బీహార్ రాష్ట్రానికి చెందినవారు వీరు రామాకాంత్ స్వన్ అనే లేబర్ సూపర్‌వైజర్ దగ్గర పనిచేస్తున్నారు. ఫిబ్రవరి 24న కంపెనీలో క్రేన్ సమస్య ఉండడంతో బ్రెయిన్ ఓనర్ పూణే నుంచి ఆపరేటర్ వినయ్‌ని రప్పించాడు. ఆపరేటర్ వినయ్ కూలీల రూంలోనే బస చేశాడు. 25న 9:30 గంటల సమయంలో భోజనం చేసుకుని అందరూ బయటికి వెళ్లారు. రాత్రి 12:30 గంటల సమయంలో రషీద్ ఖాన్‌తో గొడవ జరిగింది. ఇదిలా ఉండగా మృతుడు రషీద్ ఖాన్ మెట్లపై కూర్చొని ఫోన్లో గేమ్ ఆడుతున్నాడు. ఆపరేటర్ వినయ్ కిందికి వచ్చే క్రమంలో రషీద్ ఖాన్ తో గొడవ జరిగింది. మద్యం మత్తులో ఉన్న నిందితుడు వినయ్ రషీద్‌ఖాన్‌ను బలంగా కొట్టడంతో తలకు బలమైన గాయమైంది. కోల్పోయాడు నిందితుడు వినయ్ రషీద్ ఖాన్ జీన్స్ పాయింట్స్ సహాయంతో మెడకు కట్టి బాత్రూం లోకి లాక్కెళ్లాడు. నీళ్లు పోసి లేపే ప్రయత్నం చేశాడు, కానీ లేవలేదు. రషీద్ ఖాన్ చనిపోయాడని భయంతో మృతుడి ఫోన్ తీసుకొని పరారయ్యాడు. విషయం క్రేన్ ఓనర్ కు చెప్పగా అతడు పోలీసులకు లొంగిపో వాల్సిందిగా కోరాడు. కానీ వినయ్ అలా చేయకుండా హైదరాబాదులో ఉన్నాడు. లేబర్ సూపర్‌వైజర్ రామ స్వాయాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. హైదరాబాదులో నిందితుడు ఎంజీబీఎస్ బస్టాండ్‌లో ఉన్నట్లు గుర్తించి జడ్చర్ల సబ్ ఇన్స్పెక్టర్ మల్లేష్, కానిస్టేబుల్ నరసింహ లు అతని హైదరాబాద్‌లో పట్టుకువచ్చి సీఐ కమలాకర్ ముందు హాజరు పరిచారు. నిందితుడు చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడు. పోలీసులు 103/1 ఆఫ్ బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి నిందితుడు వినయ్‌ని బుధవారం కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. కేసును ఛేదించిన ఎస్ఐ మల్లేష్, కానిస్టేబుల్ నరసింహను డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కమలాకర్‌లు అభినందించారు.



IN THE COURT OF THE HON'BLE JUDGE FAMILY COURT CUM III-ADDL. DISTRICT JUDGE AT: MAHABUBNAGAR

G.W.O.P. No. 1 of 2025

Between:
Likitha Gadepaga ...Petitioner
And
To Whom so ever concern ...Respondent

NOTICE

To
To whom so ever it may concerned ...Respondent

Take notice that the above GWOP No. 1/2025 filed by the petitioner for appoint the petitioner as guardian of the minors i.Jaya Sri D/o late G.Chandra Shekhar, aged 10 years, ii. G. Sree Vishwanath S/o late G.Chandra Shekhar, aged 8 years, Minors, u/g of their natural mother by name Likitha Gadepaga W/o late Chandra Sekhar Gadepaga, aged 32 years, Occ:House hold R/o H.No.8-107, Marlu, Palkonda road, Mahabubnagar and to permit to sell the plot No. 260 in Sy.No. 38/2/4 an extent 133.33 sq.yards Situated at Palkonda Village, Mahabubnagar Mandal & Dist. and it is posted on 20-03-2025 for appearance of anybody person interested if any objection, in person or through an advocate, in case failed to appear before this Hon'ble Court on 20-03-2025 at 10:30 AM, the petition will be decided on merits.

"By the order of the Court"
B.Kantha Reddy,
Advocate
R/o Plot No. 31, Krishna Nagar, Bhageeratha Colony, Mahabubnagar-509001 Telangana State.
Cell No. 94406 90140

రాజ్యసభ సభ్యుడు అనిల్ యాదవ్‌కు సన్మానం



నవతెలంగాణ -మదనాపురం

ఏఐసీసీ యూత్ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ను బుధవారం మదనాపురం మండలం అజ్జకోలు గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా కృష్ణవర్ధన్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో యూత్ విభాగం చేస్తున్న కార్యకలాపాలు తదితర విషయాలపై అనిల్ కుమార్ యాదవ్‌కు వివరించారు. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం యువత కృషి చేస్తున్నట్లు భూమా కృష్ణవర్ధన్ రెడ్డి వివరించారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వనపర్తి

గురువారం | మార్చి 6, 2025 | www.navatelangana.com

తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శ డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యపై కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీ ప్రజలు మంచినీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వేసవికాలం రావడంతో కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బోర్లు వేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడి కాలనీకి వెళ్లి విచారణ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు ఫోన్ లో సంప్రదించగా గురువారం కాలనీకి వచ్చి మంచినీటి సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మంద్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, తిరుపతి, జమ్మూ, సాయిలీల, బలరాం వెంకటేష్, విష్ణు సాగర్, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

యూనిట్ల గ్రౌండింగ్ వందశాతం పూర్తి చేయాలి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సురభి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలోని 16 రకాల యూనిట్ల గ్రౌండింగ్ 100శాతం పూర్తిచేసి, లక్ష్యాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులకు ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల లక్ష్యం, బ్యాంకు లింకేజీ రుణాలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికంగా బలేపేతం చేయడమే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలోని 16 రకాల యూనిట్ల గ్రౌండింగ్ 100శాతం పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ నెలాఖరులోపు ఇందిరా మహిళ శక్తి పథకం లక్ష్యాలను చేరుకోవాలని ఆయన అన్నారు. మహిళ స్వయం సహాయక బృందాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించి పెండింగ్లో ఉన్నటువంటి 30 కోట్ల లక్ష్యాన్ని ఈ నెలాఖరులోపు పూర్తిచేయాలని ఆయన అన్నారు. అదేవిధంగా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా గ్రూప్ యూనిట్లు అదేవిధంగా వ్యక్తిగత యూనిట్లు సంబంధిత బ్యాంకు వారి సహకారంతో మంజూరు చేయించి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో డిఆర్డిఓ ఉమాదేవి, డిపిఎం భాషా నాయక్, ఏ ఎల్ డి ఎం సాయి తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నవతెలంగాణ- వీపనగండ్ల

ఉమ్మడి మండల పరిధిలోని వెల్టూరు , చెల్లపాడు గ్రామాల్లో మండల ప్రాథమిక కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది 60 సం వత్సరాలు పైబడిన వారికి టీబీ, మధుమేహ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, ఎక్సరే, తెమడ పరీక్ష లు నిర్వహించారు. వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ తనిఖీ చేసి మాట్లాడుతూ వ్యాధిగ్రసులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకొని వైద్యులు సూచించిన మందులు వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ తావుర్యా, కేశవులు హెల్త్ ఎడ్యుకేటర్ రాములు జహంగీర్, హెల్త్ అసిస్టెంట్ సువర్ణ అరుణ, విద్యావతి, ఏఎన్ఎం ప్రవీణ్ రామచందర్ , ఎక్సరే టెక్నీషియన్స్ లక్ష్మీనారాయణ, ఖాజా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎంపీడీవో గోవిందరావు

నవతెలంగాణ- పాన్‌గల్

మండల పరిధిలోని జమ్మాపూర్ గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి పనులను బుధవారం ఎంపీడీవో గోవిందరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల వద్ద తాగునీరు, టెంటు సౌకర్యం ఏర్పాటు చేయడం లేదని, కొలతలకు అనుగుణంగా పనులు చేస్తున్నా రూ.100 నే వస్తున్నాయని, నెల రోజులైనా కూలీ డబ్బులు రావడంలేదని కూలీలు ఎంపీడీవో ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించి పనుల వద్ద వసతులు కల్పిస్తామని ఎంపీడీవో తెలిపారు. ఆయన వెంట ఏపీఓ కురుమయ్య తదితరులు ఉన్నారు.

భూ మాఫియాలను అరికట్టాలి

- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూబ్



నవతెలంగాణ-ఆత్మకూరు

భూ కబ్జాల మాఫియాలను కూకటి వేళ్ళతో పెకిలిస్తేనే ప్రభుత్వ ఆస్తులు, భూములకు రక్షణ ఉంటుందని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.డి.కుతూబ్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి ఏ. రవీందర్ అన్నారు. ఆత్మకూరు పట్టణంలో అక్రమ కట్టడాలను తక్షణమే నిలిపివేయాలని, రోడ్డును కబ్జా పెట్టిన మాజీ ఎంపీపీ బంగారు శీనుపై చర్యలు తీసుకోవాలని, అక్రమార్కులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక ఆందోళన బుధవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు పట్టణంలోని విలువైన ప్రభుత్వ భూములు, ఆస్తులపై కొందరు తాజా మాజీ ప్రజాప్రతినిధుల ముసుగులో అధికారు లతో చీకటి ఒప్పందాలతో కబ్జాలు, అక్రమ రిజిస్ట్రేషన్లు చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి రోడ్డును ఆక్రమిస్తున్న మున్సిపల్ కమిషనర్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా కబ్జాదారులకే సహకరించడం సోచనీయమన్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు మోష,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి నాయకులు రామచంద్రి, సౌలు, తిరుపతి,దుర్గన్న, హనుమంతు, వినోద్, నారాయణ, శుభాన్, పెంటప్ప, రాములు, ఆదాం, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

హరితం హరీ..!

- నీరులేక ఎండుతున్న హరితహారం మొక్కలు
- పట్టించుకోని అధికారులు
- ప్రజాధనం వృధా అవుతోందని ప్రజా సంఘాల ఆందోళన

పర్యావరణ పరిరక్షణ, పచ్చదనమే లక్ష్యంగా ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నాటిన మొక్కలు నీరులేక ఎండుతున్నాయి.. హరిత హారం కార్యక్రమంలో పోటీ పడి మొక్కలు నాటిన ప్రజా ప్రతినిధులు, అధికారులు వాటి సంరక్షణ గాలికొది లేయడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారడంతో పాటు కోట్లాదిప్రజాధన వృధా అవుతోందని ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ- వీపనగండ్ల

వీపనగండ్ల మండలంలోని 14 గ్రామపంచాయతీలో ఇప్పటి వరకు పది విడుతలుగా లక్షలాది మొక్కలు నాటినట్లు అధికారులు చెబుతున్నారు. మండలంలోని గోపాల్‌దిన్నె, తూంకుంట తదితర గ్రామాల్లోని ప్రకృతి వనాలతో పాటు ఎంపీడీవో తదితర ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల ఆవరణల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు పోటీపడి వందలాది మొక్కలు నాటారు. నాటిన మొక్క లకు ప్రస్తుతం ఎండా కాలంలో నీరు పోసేవారు లేక మొక్కలు ఎండిపో తున్నాయని ఆయా గ్రామాల ప్రజలు వాపో తున్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో వివిధ రకాల మొక్కలు నాటినమొక్కలు కొన్ని చెట్లుగా మారగా చిన్నగాఉన్న మొక్కలకు నీరు లేక ఎండిపోయే స్థితికి చేరుకున్నాయి. ప్రతినిత్యం కార్యాలయానికి వచ్చే అధికారులకు అవి కనిపించడం లేదా అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఎంపీడీవో కార్యాలయంలోనే మొక్కలకు నీళ్ల పోసేవారు లేక మొక్కలు ఎండిపోతుంటే మిగతా గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి మొక్కలను పెంచి వాటిని నాటిన తర్వాత వాటి సంరక్షణ తూతూ మంత్రంగా చేపడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు పై అధికారులు మొక్కలు ఎండిపోతే శాఖపరమైన చర్యలు తప్పవని రోజువారీగా ప్రకటనలకే పరిమితం అవుతున్నారని క్షేత్రా స్థాయిలో పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందని ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా చెట్లకు అరకొరగా నీరు పోసి, పూర్తిస్థాయిలో ట్యాంకర్ల ద్వారా నీళ్ల పోస్తున్నామని చెప్పి బిల్లులు డ్రా చేసుకుంటున్నారనే ఆరోపనలు వినిపిస్తున్నాయి. మొక్కలు ఎండిపోతున్నాయని పంచాయతీ కార్యదర్శులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వేసవికాలంలో నాటిన చెట్లకు నీళ్ల పోసి కాపా డాలని మండల ప్రజలు చేస్తున్నారు.





99,400 మొక్కల నాటడమే లక్ష్యం

వీపనగండ్ల మండలంలో 11వ విడత 2025 వనమహోత్సవంలో 99,400 మొక్కలు నాటడానికి లక్ష్యం నిర్దేశించుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే మొక్కలు పెంచుతూ వాటిని సంరక్షిస్తున్నారు. ఎండలు ముదురుతున్నందున మొక్కలు ఎండిపోకుండా నర్సరీలో గ్రీన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈసారి వనమాసంలో ఇంటి ఆవరణంలో నాటుకునేందుకు పండ్లు, పూల మొక్కలు వంటివి సిద్ధం చేస్తున్నారు. ప్రతి ఇంటికి 6 మొక్కలు చొప్పున ఇవ్వనున్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు నీళ్ల పట్టేందుకు ఉపాధి హామీ పథకం కింద వన సేవకులను నియమించారు. బొల్లారంలో 6వేలు, గోపాల్ దిన్నెలో 6500, గోవర్ధనగిరిలో 7వేలు, కల్వరాలలో 9వేలు, కొర్లకుంటలో 5వేలు నాగర్లబండ తండాలో 5,500, పుల్గర్ చర్లలో 7,500, రంగవరంలో 6వేలు సంపత్‌రావుపల్లి 7వేలు, సంగినేనిపల్లిలో 6వేలు, తూముకుంటలో 8,400, వల్లభాపురంలో 7వేలు, వల్లభాపురం తండాలో 6,500, వీపనగండ్లలో 12వేల మొక్కలను నాటేందుకు లక్ష్యంగా పెటుకున్నట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు



గత ప్రభుత్వం హరిత హారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. మండల స్థాయి అధికారులు గ్రామస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల గ్రామాల్లో నాటిన మొక్కలు ఎండిపోతున్నాయి. దీంతో ఆశించిన స్థాయిలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలకు నీళ్ల లేక ఎండిపోతున్నాయి. జిల్లా అధికారులు స్పందించి ఎండాకాలంలో మొక్కలకు నీరందించేలా చూడాలి.

- వి.కృష్ణయ్య,
వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు

మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు



వచ్చే వనమహోత్సవం కార్యక్రమం నాటికి అన్ని రకాల మొక్కలను సిద్ధం చేస్తున్నాం. లక్ష్యానికి అనుగుణంగా మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. ఈసారి 99, 400 మొక్కలు నాటే విధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రతి నర్సరీలో మొక్కలు ఎండిపోకుండా గ్రీన్ షెడ్లను ఏర్పాటు చేస్తున్నాం. గ్రామాలలో మొక్కలు ఎండిపోకుండా ట్రాక్టర్ ద్వారా నీరు పోస్తున్నాం.

- శ్రీనివాసరావు, ఎంపీడీవో

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పాన్‌గల్

వనపర్తి జిల్లాలో బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో పకడ్బం దీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ జీ.వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరు, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన మౌలిక వసతులను ఆయన పరిశీలించారు. పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 92 మంది విద్యార్థులకు గాను 90 మంది హాజరయ్యారని ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి వివరించారు. పరీక్ష కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వీపనగండ్ల మండలంలో..

వీపనగండ్ల: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమైనట్లు ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం తెలుగు పరీక్షకు 72 మంది విద్యార్థు లకుగాను 69 విద్యార్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం దగ్గర ఎస్సై రాణి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల , వికాస్ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం మొదటిరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 373 విద్యార్థులకు గాను 11 మంది విద్యార్థులు గైరాజరైనట్లు సూపరింటెండెంట్ భాగ్య వర్ధన్ రెడ్డి తెలిపారు. వికాస్ కాలేజ్‌లో 167 విద్యార్థులు గాను 9 మంది విద్యార్థులు గైరాజరైనట్లు సూపరింటెండెంట్ శాంత్ రెడ్డి తెలిపారు.



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్



వీపనగండ్లలో పరీక్షా కేంద్రం నుంచి బయటికి వస్తున్న విద్యార్థులు



ఆత్మకూరులో పరీక్షా కేంద్రం నుంచి వస్తున్న విద్యార్థులు

విద్యార్థులే.. ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని తూముకుంట జెడ్పీ ఉన్నత పాఠశాల, కల్వరాల గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కలెక్టర్‌గా అవంతి, డీఈవోగా శ్రీవిద్య, ఎంఈఓగా సిద్దు, హెచ్‌ఎంగా వర్షిత్ యాదవ్ వ్యవహరించారు. తూముకుంట పాఠశాలలో కలెక్టర్‌గా వైష్ణవి, డీఈవోగా నికిత, బిందుప్రియ, ప్రధానోపాధ్యాయురాలిగా శ్రీవల్లి వ్యవహరించారు. బోధనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం చుక్క శంకం, ఉపాధ్యాయులు శ్రీలత, సాయికళ, పూర్ణిమ, తుంకుంట జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మోహన్, హుస్సేన్, శివ, శివరాములు, అర్జున్‌నాయక్, రమేష్, వెంకటస్వామి, భీమన్న, కృష్ణమ్మ, సీఆర్పీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన తిలకించిన మాజీ మంత్రి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పట్టణంలోని సీవీ రామన్ టాలెంట్ స్కూల్‌లో బుధవారం కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రదర్శనలు ఆయన తిలకించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కంచ రవి, స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్, డాక్టర్ శారద, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సిద్ధార్థ, డాక్టర్ మౌనిక, పాఠశాల అధ్యాపకులు సత్తార్, నవీన్ కుమార్, షబానా, ప్రజాకవి జనజ్వాల, ఎస్సీ ఎస్టీ కమిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



తాగునీరు లీకేజీ..

- పంటకు మళ్లించుకున్న రైతు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ - మదనాపురం

అసలే ఎండాకాలం.. కొన్ని గ్రామాల్లో తాగునీటి కోసం జనం గోస పడుతుంటే.. తాగునీటి పైప్‌లైన్ లీకేజీ కావడంతో వృధాగా పోతున్న నీటిని ఓ రైతు పంటకు మళ్లించుకుంటున్నాడు. మదనాపురం మండలంలోని గాయత్రి రెడ్ మిక్స్ క్రషర్ వద్ద రామన్ పాడ్ నుండి వనపర్తికి వెళ్లే తాగునీటి పైప్ గేట్‌వాల్ లికేజీతో నీరు వృధాగా పోతుంది. ఇదే అదునుగా భావించిన ఓ రైతు రోడ్డు అవతల వైపు ఉన్న తన పొలం వరకు చిన్నపాటి కాలువ తీసి పంటకు మళ్లించుకుంటున్నాడు. గేట్ వాల్‌వద్ద లీకేజి ఏర్పడి నెలలు కావస్తున్నా అధికారులు చూసి చూడనట్టు వ్యవరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గేట్‌వాల్ మరమ్మతు చేపట్టి తాగునీటి వృధాను అరికట్టి నీటి ఎద్దడి తీర్చాలని కోరుతున్నారు.



ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్



నవతెలంగాణ-ఉప్పునుంతల

మండల కేంద్రంలో బుధవారం సీపీఐ(ఎం) కమిటీ సభ్యులు, ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ్య నాయక్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో 6 గ్యారంటీలకు పెద్ద మొత్తంలో బడ్జెట్ కేటాయించి అమలు చేయాలని కోరారు. గ్రామాల్లో స్థానిక సమస్యలపై మార్చి 5 నుంచి 30 వరకు ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నెలకొన్న ప్రజా సమస్యలపై మండల కార్యాలయాల ముందు ధర్నా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చింతల నాగరాజు, సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కంచె హుస్సేన్, పానుగంటి శ్రీరాములు, సైదులు పాల్గొన్నారు.

సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలో సైడ్ కాలువల నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ బుధవారం ఎంపీడీవో ఆఫీస్ ఆవరణ ముందున్న మురుగు కాలువను తక్షణమే అండర్ డ్రైనేజీ నిర్మాణం చేయాలని సీపీఐ(ఎం) బృందం 17వ వార్డులో సర్వే చేసి అనంతరం సందర్శించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బి.శివ వర్మ మండల కమిటీ సభ్యులు ఎండి.సలీంలు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి కొల్లాపూర్ పట్టణానికి వస్తున్నాడని హడావుడిగా కొన్ని పనులను చేసి మిగతా వాటిని గాలికి వదిలేశారన్నారు. ప్రధానంగా సైడ్ కాలువలు మొరుగు కంపు కొడుతూ ఇబ్బంది పడతావు ప్రధాన రహదారిలో ఉన్నటువంటి కాలువ ను పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు ఆ కాలువ పైన దృష్టి పెట్టి తక్షణమే నిర్మాణం చేయాలని కోరారు. 17వ వార్డుల ప్రజలు విద్యార్థులు వెళుతున్న సందర్భంగా కాలవలో పడింది పరిస్థితి ఉందన్నారు. నిర్మాణం చేపట్టకపోతే ప్రజల్ని సమీకరించి ఆందోళనలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు బత్తిని రాజు, సాయి కుమార్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో మాచినోనిపల్లి



నవతెలంగాణ-వంగూరు

వంగూరు మండలం మాచినోనిపల్లి గ్రామంలో స్థానిక సమస్యలపై సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బాలస్వామి సర్వే చేశారు. సర్వే సందర్భంగా గ్రామంలో 4ఏళ్లుగా ఉపాధి పనులు చేపట్టడం లేదని, కూలీలు మా దృష్టికి తీసుకొచ్చారు. రైతులకు రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని, అందులో రెండు లక్షల లోపు వారికి రుణమాఫీ కాక ఎదురుచూస్తున్నామని తెలిపారు. స్థానికంగా మంచి నీళ్ళ సమస్య ఉందని, పారిశుధ్య పనులు, వీధిలైట్లు తదితర సమస్యలు ఉన్నాయని గ్రామ ప్రజలు తెలిపారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఏడాదికి ఇవ్వాలని పై సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో గుమ్మకొండ రాజయ్య, రామస్వామి, నిరంజన్, పర్వత్ రెడ్డి, రామారెడ్డి, శ్రీరంగారెడ్డి, పెంటయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభం

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలో బుధవారంతో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 163 మంది విద్యార్థులకు గాను 160 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుగా ముగ్గురు విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు తెలిపారు. అలాగే మోడల్ పాఠశాలలో 162 మంది విద్యార్థులకు గాను 14 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్ తెలిపారు. పరీక్షలను జిల్లా పరీక్షల నిర్వహణ స్క్వాడ్ కమిటీ మెంబర్ సుప్రజాత పరీక్ష కేంద్రాలను సందర్శించి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

ద్విచక్ర వాహనదారుడి పై కేసు నమోదు

నవతెలంగాణ- వెల్దండ

మండల కేంద్రం సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో శ్రీశైలం జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం స్కూటీ వాహనాన్ని ఢీ కొట్టిన సంఘటనలో ఆమనగల్లు పట్టణానికి చెందిన అఖిల్ అనే యువకునిపై కేసు నమోదు చేసినట్లు వెల్దండ ఎస్సై కురుమూర్తి బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే.. ఆమనగల్లు పట్టణానికి చెందిన అఖిల్ ద్విచక్ర వాహనంపై వెల్దండ వైపుగా వస్తూ వెల్దండ సమీపంలోని ఇండియన్ పెట్రోల్ బంక్ సమీపంలో ముందు వెళ్తున్న జగదీష్ అనే వ్యక్తి యొక్క స్కూటీని ఢీకొట్టాడు. దీంతో ఎదురుగా వస్తున్న షిఫ్ట్ కారును ఢీ కొట్టిన ఘటనలో అఖిల్, జగదీష్‌తో పాటు పలువురికి గాయాలయ్యాయి. అజాగ్రత్తగా ద్విచక్ర వాహనం నడుపు తన స్కూటీ వాహనాన్ని ఢీకొట్టాడని జగదీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అఖిల్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కేఎల్ఐ కాల్వ పనులు అడ్డుకున్న భూ నిర్వాసితులు

నవతెలంగాణ-ఉప్పునుంతల



నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలంలోని తాడూర్ గ్రామ శివారులో చేపడుతున్న డీ1(డిస్ట్రిబ్యూటరీ కెనాల్) కేఎల్ఐ కాల్వకు భూములు కోల్పోయిన 50 మంది రైతులకు చెందిన 60 ఎకరాల భూ నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండానే ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా పనులు చేసుకుంటూ పోతున్నారని రైతులు బుధవారం పనులు జరుగుతున్న ప్రదేశం వద్ద ఆందోళన చేపట్టి పనులు నిలిపివేశారు. మా పొలాల్లో పనులు పూర్తి కావస్తున్న పరిహారం డబ్బులు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేఎల్ఐ అధికారులు డబ్బులు చెల్లించాకే పనులు పూర్తి చేయాలని రైతుల డిమాండ్ చేశారు.

మిషన్ భగీరథ పైపు లైన్ పనులను పర్యవేక్షణ



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ పట్టణంలోని 5వ వార్డులో మెకానిక్ రుక్కు ఇంటి నుంచి మేస్త్రి రాజు ఇంటి వరకు మంచి నీటి పైప్ లైన్ కనెక్షన్ లేక తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతూ తమ సమస్యను మాజీ వైస్ చైర్ పర్సన్ మహిమూదా బేగం ఖాదర్ పాషా దృష్టికి తీసుకురాగ, వారు వెంటనే స్పందించి జూపల్లి కృష్ణారావు సహకారంతో నూతన మిషన్ భగీరథ పైపులైన్ వేయించారు. వార్డు ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించి ప్రజల దాహార్తిని తీర్చిన మంత్రి జూపల్లి, మాజీ వైస్ చైర్ పర్సన్‌కు వార్డు ప్రజలు తమ కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు బాధితులను ఆదుకోవాలి : డీఎస్పీ

చారకొండ : జడ్చర్ల - కోదాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా మండల కేంద్రంలో బైపాస్ రోడ్డులో ఇండ్లను కోల్పోయిన బాధితులకు వెంటనే స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ మహారాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారంతో మండల కేంద్రంలో ప్లాట్ కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇండ్లు కోల్పోయిన బాధితులకు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పుస్తకం చరిత్రకు ప్రామాణికం : డీఎస్పీ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎంత ఆధునిక టెక్నాలజీ వచ్చిన సోషల్ మీడియా ఎంత ప్రభావితం చేసిన మనం కంప్యూటర్ యుగంలో జీవిస్తున్నా చరిత్రలో ప్రామాణికంగా నిలిచేది పుస్తకమే అని నాగర్‌కర్నూల్ డీఎస్పీ బుర్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం దగ్గర నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తక పఠనంపై స్పందించాలి. చరిత్ర దాని ఆవశేషాలు మానవ సంస్కృతి వంటివి తెలుసుకోవాలంటే పుస్తక పఠనం అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు మాట్లాడుతూ. జీవిత సమస్యలకు పరిష్కారం చూపేది పుస్తకం అని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే విధానాలు వాటి వైఫల్యాలు ప్రజలకు తెలియజేయడానికి పుస్తకాలు ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో నవతెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, మహబూబ్‌నగర్ రీజియన్ మేనేజర్ కార్తీక్ ఐద్వా జిల్లా కార్యదర్శి కందికొండ గీత రచయితలు వనపట్ల సుబ్బయ్య ముచ్చర్ల దినకర్ కాశన్న వహీద్ ఖాన్ నాయకులు యాదయ్య అశోక్ డెస్క్ ఇన్చార్జి భాస్కర్ ఉమ్మడి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏ పరిపూర్ణం బుక్ హౌజ్ బాధ్యులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్

నవతెలంగాణ-కొల్లాపూర్

సంక్షేమ హాస్టల్లో పెండింగ్‌లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారాసింగ్ బుధవారం పట్టణంలోని ఎస్ఎఫ్ఐ డివిజన్ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో విద్య రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్‌లో కనీసం విద్యా శాఖ మంత్రిని కేటాయించలేని పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వారు విమర్శించారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ భ్రష్టు పట్టిపోతున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్స్ మెచ్చార్జీలు నేటికీ విడుదల



చేయగా అనేక ఇబ్బందులు పడతావున్న పట్టించుకున్న పరిస్థితి లేదు. గురుకులాలు వందల సంఖ్యలో ఏర్పాటుచేసిన ఆ వసతి గృహాలలో వస్తువులు కరువయ్యాయి. సొంత భవనాలు లేక ఇరుకు గదిలోని విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. పురుగుల అన్నం, నీళ్ల సాంబార్‌తో విద్యార్థులు సతమతమవుతున్నారని, నాణ్యమైన ఆహారం అందక స్థానిక ఉపాధ్యాయుల వేధింపులు భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవట్లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడం వలన నేడు విద్యార్థులకు ఉన్నత విద్య అందని ద్రాక్షల తయారైందన్నారు. విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్‌మెంట్ లేక చదువులను మధ్యలోనే ఆపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజుల యొక్క దోపిడీ నిత్య కృతమవుతున్న పాలక ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యా వ్యవస్థ పైన సరైన ప్రణాళిక తయారు చేసి విద్యారంగాన్ని కాపాడాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉందన్నారు. అనంతరం నూతన డివిజన్ కమిటీ ఏర్పాటు చేశారు. డివిజన్ అధ్యక్షుడిగా గణేష్, డివిజన్ ఉపాధ్యక్షులుగా కార్తీక్, చిన్న సహాయ కార్యదర్శిగా చింటూ, కార్తీక్, 18 మందితో నూతన డివిజన్ కమిటీని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.కార్తీక్, నాయకులు శివకుమార్, గణేష్, కార్తీక్, చింటూ, చిన్న, భాస్కర్, అంజి, మనోజ్, శివప్రసాద్, చందు, ఆకాష్, భరత్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై సీఎం మౌనం వీడాలి

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మేరకు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై ముఖ్యమంత్రి మౌనం వీడాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తక్షణమే అంబేద్కర్ అభయాస్తం మార్గదర్శకాలు ప్రకటించాలని ఏప్రిల్ మాసం పూర్తిగా పూలే అంబేద్కర్‌కు సంబంధించినదని చేవెళ్ల డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా ఏడాదికి 750 కోట్లు చొప్పున కేటాయిస్తామని రైతుబంధు, రైతు బీమా వసతి కల్పిస్తామని దళితులకు కేటాయించిన అసైన్డ్ భూములకు హక్కు పత్రాలు ఇస్తామని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇంతవరకు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోవడం లేదు. దళిత బంధు స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పేరిట రూ.12 లక్షలు ఇస్తామని ఇంతవరకు అమలు చేయడం లేదన్నారు. 2018 నుంచి ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదని తక్షణమే గ్రౌండ్ చేసిన రుణాలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏప్రిల్ మాసంలో పూర్తిగా మహనీయుల మాసంగా ప్రకటించి రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా కుల వివక్ష అంటరానితనం ఏ గ్రామంలో ఉన్న అధ్యయనం చేసి ప్రత్యక్ష ప్రతిఘట ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో ఎంతో అభివృద్ధి చెందిన నేటికీ కుల వివక్ష అంటరాని తనం కొనసాగించడం సిగ్గుచేటన్నారు. 11 నెలల క్రితం దళితుల కోసం ప్రకటించిన ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దళిత మహిళలు వారి హక్కులు అనే అంశంపై సెమినార్లు జిల్లావ్యాప్తంగా మార్చి 8న నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, కేవీపీఎస్ మండల నాయకులు ముద్రమల్ల చంద్రయ్య, వింజమూరు డేవిడ్, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి బొల్లె జగన్, కల్వకుర్తి విజయ్ పాల్గొన్నారు.



ఉమ్మడి జిల్లాలో ముందంజ కొనుగోలులో ఉప్పునుంతల సొసైటీ వెనకంజ

- మూడు రోజులైనా ప్రారంభం కానీ వేరుశనగ కొనుగోళ్లు
- గోన సంచులు లేవని మూడు రోజులుగా రైతుల పడిగాపులు
- నాలుగో కోట్ల మేర నిల్వ నిధులున్నా రైతులకు నిరీక్షణ

నవతెలంగాణ-అచ్చంపేట/ఉప్పునుంతల

తెలంగాణ ప్రభుత్వం రైతులకు పండించిన పంటకు మద్దతు ధర కల్పించే దిశగా మార్కుఫెడ్ సహకారంతో ఉప్పునుంతల వ్యవసాయ సహకార సంఘం బ్యాంక్ ఆధ్వర్యంలో సోమవారం కొనుగోలు సెంటర్‌ను ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ప్రారంభించిన నాటి నుంచి బుధవారం వరకు గన్ని బ్యాగులు లేవని కొనుగోలు ప్రారంభించలేదు. దీంతో పంటను తీసుకువచ్చిన రైతులు తమ ట్రాక్టర్ల ద్వారా మూడు రోజులుగా కొనుగోలు కేంద్రం వద్ద పడిగాపులు కాసే పరిస్థితి దాపురించింది. సహకార సంఘం అధికారులను వివరణ కోరగా కేంద్ర ప్రభుత్వం నుంచి గన్ని బ్యాగులు రావాల్సి ఉందని, అందుకే కొనుగోలు ఆలస్యం అయిందని సూచిస్తున్నారు. అయితే మరోవైపు గోదాం వద్ద గన్ని బ్యాగులు లేవని తెలిసి కూడా కొనుగోలు కేంద్రం ఎందుకు ప్రారంభించారని రైతుల నుంచి వ్యతిరేక ప్రశ్నలు మొదలయ్యాయి. దీంతో బ్యాంకు సిబ్బంది చేసేదేమీ లేక మొండివైఖరి ప్రదర్శిస్తూ రేపు మాపు అంటూ మూడు రోజులు కాలయాపన చేశారని, సంబంధించిన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగున్నర కోట్ల మిగులు బడ్జెట్‌లో ముందంజలో ఉన్న ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులకు మద్దతు ధరతో వేరుశనగ కొనుగోళ్ల విషయంలో వెనుకంజలో ఉందని



పలువురు చర్చించుకుంటున్నారు. కేవలం పంట పండించిన రైతుల వద్దనే వేరుశనగ కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధరతో లాభాలు చేకూర్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టి ఏలాంటి అవకతవకలకు తావు లేకుండా సజావుగా కొనుగోలు చేపట్టే విధంగా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మొదటి రోజే కమిషన్ ఏజెంట్లు అత్యుత్సాహం ప్రదర్శించి రైతుల దృష్టిలో కొనుగోలు సెంటర్ ను బద్నాం చేశారని మరికొందరు చర్చించుకున్నారు. ఏది ఏమైనా రైతులకు అన్యాయం జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా సహకార సంఘం సిబ్బంది చురుగ్గా పనిచేయాలని పలువురు సూచించారు.

గురువారం నుంచి కొనుగోలు ప్రారంభిస్తాం..

మూడు రోజులుగా గన్ని బ్యాగులు లేక కొనుగోలు ఆగిన విషయం వాస్తవమే. బుధవారం మధ్యాహ్నం గన్ని బ్యాగులు వచ్చిన హమాలి సమస్యతో కొనుగోళ్లు ప్రారంభించలేకపోయాం. గురువారం కొనుగోలు ప్రారంభిస్తాం. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రైతుల వద్ద మాత్రమే కొనుగోలు చేస్తాం.

– రవీందర్ రావు, పీఏసీఎస్, సీఈవో.

స్థలాలు లేని పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి ఈశ్వర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

జటప్రోలు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా పేద ప్రజలందరితో కలిసి సమావేశం సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో దాదాపు 700మంది నిరుపేదలుకు ఇళ్ల స్థలాలు లేవని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దరఖాస్తుల సందర్భంగా గుర్తించిందన్నారు. అలాంటి నిరుపేదలు ఓకే ఇంటిలో మూడు నాలుగు కుటుంబాలు జీవనం కొనసాగి స్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారికి సర్వేనెంబర్ 177లో ఉన్న ప్రభుత్వ భూమినీ పేదలందరికీ పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లేకుంటే పేదలందరికీ సమీకరించి ఇళ్ల స్థలాల లేనివారికి 177 సర్వే నెంబర్లు ఉన్న భూమిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆక్రమించి పేదలందరితో గుడిసెలు వేయిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ స్పందించి పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలనాదుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు హనుమంతు, గోపాల్, మల్లేష్, సలీం, పేదలు పాల్గొన్నారు.

'లబ్ధిదారులు త్వరగా పనులు ప్రారంభించాలి'



నవతెలంగాణ - ఊరుకొండ

ఊరుకొండ మండలంలోని నర్సంపల్లి గ్రామాన్ని పైలెట్ గ్రామంగా ప్రభుత్వం ప్రకటించిందని.. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం పనులను త్వరగా ప్రారంభించాలని ఎంపీడీవో కృష్ణయ్య తెలిపారు. బుధవారం నర్సంపల్లి గ్రామాన్ని సందర్శించి ఇదివరకే ఎంపిక చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను చైతన్య పరచి మరో నాలుగు ఇండ్లకు మార్క్ అవుట్ ఇప్పించి ముగ్గు పోయించడం జరిగిందని తెలిపారు. ఇదివరకే నాలుగు ఇండ్లకు ముగ్గు పోయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకట్ రెడ్డి, గోపాల్, శ్రీశైలం, నిరంజన్, ఎంపీఓ లక్ష్మణ్ నాయక్, ఏపీఓ నరసింహ, పంచాయతీ కార్యదర్శి మంజుల, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పీఏసీఎస్ ద్వారా మరిన్ని నైపుణ్య సేవలు అందించాలి

- ఆర్‌సీఎస్ కమిషనర్ సురేందర్ మోహన్

నవతెలంగాణ- తెలకపల్లి

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ ద్వారా సంఘ చైర్మన్, వైస్ చైర్మన్, సంఘ సభ్యులు సిబ్బంది రైతులకు మరిన్ని నైపుణ్య సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆర్‌సీఎస్ కమిషనర్ సురేందర్ మోహన్(ఐఏఎస్) అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధిని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీక్షించి అంచలంచలుగా ఎదిగిన సంఘ అభివృద్ధిని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, సంఘ సిబ్బంది, రైతులు అందరు సమిష్టి కృషితో సంఘం అభివృద్ధి చెందిందని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా మెరుగైన సేవలను రైతులకు అందించాలని సూచించారు. అనంతరం కమిషనర్‌ను చైర్మన్, వైస్ చైర్మన్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అడిషనల్ రిజిస్ట్రార్ శ్రీనివాసరావు, డీసీఓ రఘునాథ రావు, సూపరింటెండెంట్ మధురావు, మార్క్‌ఫెడ్ డీఎం, అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మామిళ్ళపల్లి యాదయ్య, కార్యవర్గ సభ్యులు ఉంద్యాల రాజ మహేందర్ రెడ్డి, ఉషన్న, అచ్యుతా రెడ్డి, రాజు, లింగస్వామి, రేణుకమ్మ, ఏడీఏ, ఎంఏఓ, సీఈఓ ధర్మవీర్ సంఘ సిబ్బంది, రైతులున్నారు.



అక్రమ ఇసుక తరలింపుకు చక్రం తిప్పుతున్న వీఆర్ఏ

- ఇసుక ట్రాక్టర్ పట్టుకొని రెవెన్యూ సిబ్బందికి అప్పగించిన రవీందర్ రావు

అచ్చంపేట/ఉప్పునుంతల



మండలంలోని మొలగర పెద్దాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆఫ్‌లైన్ ద్వారా స్థానిక తహసీల్దార్ పర్మిషన్లతో ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయి. అయితే అదే అదునుగా భావించిన మరికొందరు ఎలాంటి పర్మిషన్లు లేకుండా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతుండగా స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. అయితే ఇదంతా క్వారీ వద్ద ఉన్న రెవెన్యూ సిబ్బంది అయినా వీఆర్ఏ ప్రోత్సాహంతోనే కొనసాగుతుందని పెద్దాపూర్ గ్రామవాసి కొత్త రవీంద్రరావు ఆరోపించారు. అంతేకాకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రోజుకు రెండు ట్రిప్పులు మాత్రమే అధికారికంగా తరలించాలి. కానీ మూడో ట్రిప్ వచ్చినప్పుడు వీఆర్ఏ ఒక్కో ట్రాక్టర్‌కు రూ.500 చొప్పున వసూలు చేసి అక్రమ రవాణాకు పాల్పడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
గురువారం మార్చి 06, 2025 www.navatelangana.com

కూలీల సంఖ్య పెంచాలి : ఎంపీడీఓ



నవతెలంగాణ -ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని అలాగే ప్రతి గ్రామంలో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలని ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ అన్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని మండల పరిషత్ భవనంలో బుధవారం సాయంత్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామంలో మంచినీటి సౌకర్యం తదితర పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో ఉపాధి పనులను ముమ్మరంగా చేపట్టాలని సూచించారు. ఉపాధి పనులు కూలీలకు కల్పించడంలో నిర్లక్ష్యం చేయరాదని ఉపాధి పనులకు కూలీలు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా కూలీలకు అవగాహన కల్పించాలన్నారు. దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో పైప్‌లైన్ లీకేజీ లేకుండా చూడవలసిన బాధ్యత పంచాయతి కార్యదర్శులపై ఉందన్నారు. గ్రామాలలో తాగునీటి ఎద్దడి లేకుండా లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి సౌకర్యం పుష్కలంగా ఉండేటట్టు చూడాలన్నారు. గ్రామాలలో మురికి కొలువలు శుభ్రంగా ఉండేటట్టు చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అనంతరం తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎంఎల్ రాజు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సత్య ప్రకాష్, మండలంలోని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు సీనియర్ మెట్లు తదితరులు పాల్గొన్నారు.

జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్‌కు గోల్డ్ మెడల్



నవతెలంగాణ-నారాయణపేట

9 నెలల పాటు హైదరాబాద్ మొయినాబాద్ నందు శిక్షణను పొంది నారాయణపేట జిల్లాకు వచ్చిన నూతన జాగిలం లక్కీని బుధవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు ఎస్పీ యోగేష్ గౌతమ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాలుగు రాష్ట్రాలు తెలంగాణ, త్రిపుర, బీహార్, గోవా రాష్ట్రాలకు సంబంధించిన 32 డాగ్స్ పేలుడు పదార్థాలు గుర్తించడంలో పోటీ పడగా అందులో నారాయణపేట జిల్లా డాగ్ లక్కీ డాగ్ హాండ్లర్ పీసీ భగవంతుకు గోల్డ్ మెడల్ రావడం జరిగిందని ఆర్ఐ నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన జాగిలం లక్కీ, డాగ్ హాండ్లర్ బాగవంతులను ఎస్పీ అభినందించి గోల్డ్ మెడల్, ప్రశంస పత్రం అందించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అంతర్గత భద్రతలో కీలక పాత్ర పోషించనున్న జాగిలాల బృందానికి మరో జాగిలం లక్కీ రావడం అదనపు బలంగా, సంతోషకరమని తెలిపారు. ఈ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ జాతికి సంబంధించిన జాగిలం, ఈ జాగిలం ముఖ్యంగా పేలుడు పదార్థాలైన టీఎన్‌టీ, ఆర్‌డీఎక్స్, పీఈటెన్, సేఫ్టీ ఫ్యూస్, కార్డెక్స్, అమోనియం నైట్రేట్, జిలటిన్ స్టిక్స్, అత్యాధునిక ఆయుధాలైన ఐఈడీలు, బాంబులను కనుగొనడంలో వీటి పనితీరు దిట్ట అని తెలిపారు. డాగ్‌కు ఉండడానికి సంబంధించిన అన్ని సదుపాయాలు కల్పించాలని, ప్రతిరోజూ ఎక్సర్‌సైజ్, వాటికి కావాల్సిన డైట్ అందించాలని, జిల్లా పరిధిలో నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆర్ఐకి తెలిపారు. కార్యక్రమంలో రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ నరసింహ, డాగ్ స్క్వాడ్ బృందం ఇంచార్జ్ రాజేశ్వర్ రెడ్డి, పోలీసు జాగిలం లక్కీ, హాండ్లర్ పీసీ భగవంత్ తదితరులు పాల్గొన్నారు.

రవన్న తొమ్మిదవ వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నారాయణపేట

జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్‌లో రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న తొమ్మిదవ వర్ధంతి సభ పోస్టర్ సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు బి.యాదగిరి మాట్లాడుతూ మిత అతివాదులకు వ్యతిరేకంగా ప్రజా పంథాకై పోరు నడిపిన రాయల సుభాష్ చంద్రబోస్ రవన్న 9వ వర్ధంతి సభ ఖమ్మం ఇల్లందులో రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకత్వం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా, తర్వాత న్యూ డెమోక్రసీ పార్టీకి దాదాపు రెండున్నర దశాబ్దాలకు పైగా రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కేంద్ర కమిటీ నాయకునిగా ఉన్నా ఖమ్మం వరంగల్ పశ్చిమగోదావరి ఏజెన్సీ ఉద్యమానికి దశబ్దల కాలం పునాదులు వేస్తూ తీవ్రంగా కృషి కొనసాగించారన్నారు. అన్న ఆశయ సాధన కోసం పని చేయాలని ఖమ్మంలో ఈ నెల 9న జరిగే తొమ్మిదవ వర్ధంతిని పెద్ద ఎత్తున నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ డివిజన్ నాయకులు, చెన్నారెడ్డి, ప్రశాంత్, బి.నరసింహ, అంజి, సాయి, కెంచ నారాయణ, జి.వెంకటప్ప, వెంకటేష్ గౌస్, సూరి పాల్గొన్నారు.

వైభవంగా గుండాల రథోత్సవం



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని గుండాల శ్రీ అంబాల రామలింగేశ్వర స్వామి పెద్ద రథోత్సవ వేడుకలు బుధవారం తెల్లవారుజామున వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ పూజారుల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్ధరాత్రి అనంతరం రథోత్సవ వేడుకలు ప్రారంభమై ఆలయ సమీపంలోని ముఖద్వారం చుట్టూ ఊరేగింపు నిర్వహించారు. పెద్ద రథోత్సవ వేడుకలకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రథోత్సవ వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వెల్దండ ఎస్సై కురుమూర్తి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీతో పాటు ఆలయ అర్చకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయ



నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని తెంపినసిపల్లి గ్రామానికి చెందిన కడవంచి సాయమ్మ మంగళవారం మృతి చెందింది. సాయమ్మ కుటుంబ సభ్యులను బుధవారం గ్రామ బీఆర్ఎస్ నాయకులు గండికోట రాజు పరామర్శించి ఓదార్చారు. అనంతరం అంత్యక్రియలు ఖర్చులు నిమిత్తం రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో రూ.2వేల ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ పరంగా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన వారికి హామీ ఇచ్చారు.

'మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి'



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాంజెండర్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లాలో మైనార్టీ గురుకుల పాఠశాలలో బుధవారం మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నషా ముక్త్ భారత్ వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య మాట్లాడుతూ గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి, వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని, డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, మంచిగా చదివి మంచి స్థాయిలో ఉండాలని, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఖాజా మహబూబ్ ఖాన్, స్కూల్ ఉపాధ్యాయులు అన్వర్ పాషా, విద్యార్థులు పాల్గొన్నారు.

బతుకు భారం

- వేతనాలు కోసం ఎదురుచూపులు
- అప్పు చేసి కుటుంబ పోషణ
- పూట గడవడం కష్టం..?





నవతెలంగాణ - ఊట్కూర్

గ్రామ పంచాయతీ కార్మికులు సిబ్బందికి సకాలంలో జీతం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని నెలల తరబడి చేసిన పనికి రావాల్సిన జీతం నెలనెల అందక బతుకులు భారంగా మారు తున్నాయి. ప్రతి నెల వేతనం చెల్లించేవిధంగా చూడాలని అనేకసార్లు అధికారులకు కోరిన వేతనం చెల్లించడంలో మాత్రం మార్పు లేదని రెండు, మూడు నెలలు గడిచిన వేతనాలు అందని పరిస్థితి నెల కొంది. ప్రతి గ్రామ పంచాయతీలలో తెల్లవారుజామునే ఎవరూ లేవక ముందే రోడ్డు పైకి వచ్చి రోడ్డుపై పడిన చెత్తా చెదారన్ని శుభ్రం చేస్తున్నప్పటికీ వేతనాలు మాత్రం సకా లంలో అందటం లేదని, ప్రతినెల వేతనాలు రాకపోవడంతో కార్మికులు దిక్కుతోచని పరిస్థితి దాపురించింది. కొన్ని గ్రామ పంచాయతీలలో గత డిసెంబర్ నుంచి ఇప్పటివరకు వేతనాలు రాలేదని, మరికొన్ని గ్రామాలలో రెండు నెలల వేతనాలు రావాల్సింది ఉంది. మండలంలో 23 గ్రామ పంచాయతీలలో బిల్ కలెక్టర్లు, కారోబార్లు, వాటర్ మెన్, స్వీపర్లు మొత్తం దాదాపు 109 మంది గ్రామ పంచాయతీ కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు.

వేతనాల కోసం వేచిచూసే పరిస్థితి...

చేసిన పనికి సకాలంలో వేతనాలు రాకపోవడంతో నెలలతరబడి వేసి చూసే పరిస్థితి. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో పూట గడవడం భారంగా మారింది. సకాలంలో వేతనాలు రానిపక్షంలో అప్పులు చేసి కుటుంబాలను నేటు కొస్తున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న తమ కష్టాన్ని గుర్తించడం లేదని, వచ్చే వేతనం కూడా తక్కువగా ఉందని కనీస వేతనం అమలు చేయాలని కార్మికులు కోరు తున్నారు. వచ్చే తక్కువ వేతనం కూడా నెలనెలా రావటం లేదని, ఎప్పుడొస్తుందో తెలియని పరిస్థితి నెలకొన్నదని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేతనాల కోసం అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేతనాలు సకాలంలో చెల్లించక పోయినప్పటికీ గ్రామ పంచాయతీలలో పనులు చేస్తున్నామని తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నామని కార్మికులు వాపోతున్నారు. సకాలంలో జీతాలు అందకపోవటంతో పనులు ఎలా చేయాలో తెలియక అయోమయంలో నెలకొందని తప్పని పరిస్థితిలో గ్రామంలోని గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం పనులు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ప్రభుత్వాలు మారిన తమ బతుకులు బాగు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సకాలంలో వేతనాలు అందేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి..

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి. ప్రతినెల జీ.పీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలి. వారంలో ఒకరోజు సెలవు దినంగా ప్రకటించాలి. ఇప్పటికైనా ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల వేతనాలు చెల్లించాలి.

– నారాయణ, సీఐటీయూ మండల కన్వీనర్



జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి..

గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలు వచ్చేటట్లు చూడాలి. పెండింగ్ వేతనాలు చెల్లించాలి. జిల్లా అధికారి, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శిల దృష్టికి తీసుకుని వెళ్ళటం జరిగింది. జీ.పీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

– డీ.హనుమంతు (బిజ్వార్), జీ.పీ వర్కర్స్ మండల అధ్యక్షుడు ఊట్కూర్.



కాంగ్రెస్ హయాంలో ముదిరాజ్‌లకు పెద్దపీట

- ముదిరాజ్‌ల కృతజ్ఞత సభలో ఎమ్మెల్యే





నవతెలంగాణ-మక్తల్

కాంగ్రెస్ హయాంలోనే ముదిరాజ్‌లకు పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారి కులగణన సర్వే జరిపి ముదిరాజ్ లే అత్యధికం అని అధికారికంగా తెలిపిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలకు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు, ముఖ్య అతిథిగా పాల్గొన్న మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరికి ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సంఘం ముఖ్యనాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ముదిరాజ్‌ల తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్‌ల సంఖ్యను అధికారికంగా ప్రకటించి, రాజకీయాలలో వారి శాతానికి తగ్గట్టు సీట్లను కేటాయిస్తామని తెలియజేసినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు పెద్ద పీఠ వేస్తున్నది. కావున ముదిరాజ్ సోదరులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అందుకు గాను పలు ముదిరాజ్ సభలకు ఒక్క పిలుపుతో వేలాదిగా ముదిరాజ్‌లు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలం మధు, వెంకటేష్, అందే బాబయ్య, ముదిరాజ్ ముఖ్యనాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తును పరిశీలన



నవతెలంగాణ - నారాయణపేట

బుధవారం ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని శ్రీసాయి జూనియర్ కళాశాలలో జరుగుచున్న పరీక్ష కేంద్రంను డీఎస్పీ నల్లపు లింగయ్య బుధవారం సందర్శించి అక్కడ విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. పరీక్షలు ప్రారంభం నుంచి పరీక్ష పేపర్లు వెళ్లే వరకు పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీసులకు డీఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబంది పాల్గొన్నారు.

ఊట్కూర్ : ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. బుధవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రంను సందర్శించి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం సందర్భంగా ఊట్కూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేయడం జరిగిందన్నారు. జిల్లావ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘ టనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ప్రారంభం నుంచి పరీక్ష పేపర్లు వెళ్లే వరకు పోలీసు అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీ సులకు సూచించారు, ఉట్కూర్ ఎస్ఐ కృష్ణంరాజు, పోలీసు సిబంది తదితరులు పాల్గొన్నారు.



న్యాయం కోసం 36 రోజులుగా ఒంటరి మహిళ దీక్ష

- ఒంటరి మహిళకు న్యాయం జరిగేలా చూస్తాం
- ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్



నవతెలంగాణ - ఊరుకొండ

తనకు న్యాయంగా రావాల్సిన డబ్బుల కోసం ఓ ఒంటరి మహిళ గత 36 రోజులుగా తమ గ్రామ నడిబొడ్డున దీక్ష చేపడుతుంటే ఏ ఒక్కరు పట్టించుకున్న పాపాన పోలేదని.. ఒంటరి మహిళలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని ఓబీసీ జిల్లా అధ్యక్షులు, నర్సంపల్లి మాజీ సర్పంచ్ వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ హామీ ఇచ్చారు. బుధవారం ఊరుకొండ మండలం జగబోయినపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన ఒంటరి మహిళ ఎలుగొండ కవిత గ్రామానికి చెందిన కొంతమంది తనకు అన్యాయం చేశారని.. తనకు తన కుటుంబానికి న్యాయం చేయాలని.. గత 36 రోజులుగా గ్రామ నడిబొడ్డున చేపడుతున్న దీక్షలకు మద్దతుగా ఓబీసీ జిల్లా అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్, తలకొండపల్లి మండల రెడ్డి సంఘం నాయకులు హరి మోహన్ రెడ్డి, కల్వకుర్తి తాలూకా జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య బీజేపీ సీనియర్ నాయకులు తాడెం చిన్న పలువురు ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఒంటరి మహిళకు న్యాయంగా రావలసిన డబ్బుల కోసం దీక్ష చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణంగా తమ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. ఎలుగొండ కవిత తనకు అన్యాయం చేసిన నలుగురు వ్యక్తుల గూర్చి వారికి తెలపడంతో.. ఒంటరి మహిళకు అన్యాయం చేసిన ఆ నలుగురు వ్యక్తులపై జిల్లా కలెక్టర్‌కి, జిల్లా ఎస్పీకి తెలియజేసి.. న్యాయం జరిగేటట్లు చూస్తానని హామీ ఇచ్చి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో ముత్తిగారి రవి, మల్లేష్, వేణునాయక్, వివిధ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, బాదిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండలంలోని మరికల్ గ్రామంలోని పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలను బోధించారు. డీఈఓగా మల్లీశ్వరి, ఎంఈఓగా శ్రావంత్, ప్రధానోపాధ్యాయులుగా శరత్ విధులు నిర్వహించారు. అలాగే 31 మంది విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ శెట్టి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

ఆదివాసి ఎరుకలను ఎస్టీ-ఏ గ్రూపులో చేర్చాలి

- ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్



నవతెలంగాణ -కోడేరు

ఆదివాసి ఎరుకల ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అణచివేతకు గురవుతూ ఆదివాసి ఎరుకల కులస్తులను ఎస్టీ-ఏ గ్రూపులో చేర్చాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మల్లేష్ డిమాండ్ చేశారు. ఆదివాసి ఎరకల ప్రజలు అత్యంత వెనుకబాటు తనానికి గురవుతున్న ఎరుకల తెగను గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్టీ జనాభా ప్రాతిపదికన కాకుండా విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయాల్లో వెనుకబడిన ఆదివాసి ఎరుకల తెగను ఎస్టీ-ఏ గ్రూపులో చేర్చాలని, అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్టీలో ఏబీసీడీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసులకు న్యాయం జరగాలన్నారు. ఎస్టీ జాబితాలోని 33 ఉప కులాలు ఉన్నాయి. అణచివేతకు గురవుతూ గ్రామాలకు దూరంగా ఉంటూ గ్రామాలకు దూరంగా ఉన్న ఆదివాసి ఎరుకల జాతికి అన్యాయం జరుగుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన సంక్షేమ పథకాలు రాజ్యాంగ పలాలు ఎస్టీలోని కొన్ని గిరిజన తెగలకు మాత్రమే సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. ఎరుకల జాతిప్రజలు ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ, సామాజికంగా రాజకీయంగా అణిచివేతకు గురవుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల అధ్యక్షుడు, మనపాడు గోపాల్, కార్యదర్శి విజయ్, కుమార్, రమేష్, శేఖర్, మల్లేష్, బాలరాజు, సతీష్, శాంతయ్య, రాజు, నరసింహ, గణేష్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలని ఎంపీకి వినతి



నవతెలంగాణ-వెల్దండ

విజయ డైరీలో పాలు పోసి రైతులకు సకాలంలో పాల బిల్లులు చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతూ విజయ డైరీ ఆధ్వర్యంలో బుధవారం నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవికి వెల్దండ మండలం తిమ్మినోనిపల్లి గ్రామ విజయ డైరీ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, కోట్ర చైర్మన్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులను వెంటనే చెల్లించాలని కోరారు. సకాలంలో పాలబిల్లులు అంతక రైతులు పాడియావుల దాణా ఖర్చులకు, రైతుల ఇంటి ఖర్చులకు, రైతుల పిల్లల చదువుల ఫీజులు కట్టలేని పరిస్థితులలో ఉన్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు విడుదల చేసి రైతుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. ప్రతి 15 రోజులకు ఒకసారి బిల్లు చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ కల్వకుర్తి నాయకులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న కట్ట శ్రీనివాస్ ముదిరాజ్

నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ టౌన్ మున్సిపాలిటీ పరిధిలో నిరుపేద కుటుంబానికి చెందిన ఎండి.హుస్సేన్‌కి ఈ మధ్యకాలంలో యాక్సిడెంట్ జరిగి కుడికాలు విరగడంతో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట శ్రీనివాసులు కుటుంబానికి బియ్యం, నిత్యవసర సరుకులు వితరణ చేశారు. కుటుంబ సభ్యులకి మనోధైర్యాన్నిచ్చి వారికి కొంత ఆర్థిక సాయం కూడా చేశారు. కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహాయ సహకారాలు కూడా ఉంటాయని చెప్పారు.

ఉపాధి కూలీలు సరైన కొలతలతో పనిచేయాలి

- ఎంపీడీవో జయరాం నాయక్..

నవతెలంగాణ-నవాబ్‌పేట

నర్సరీలలో మొక్కలను త్వరగా పెంచేందుకు సిద్ధం చేయాలని ఎంపీడీవో జయరాం నాయక్, ఏపీఓ జ్యోతి కలిసి చిన్న దరిపల్లి గురుకుంట గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పనిచేసే కూలీలకు సరైన సమయంలో డబ్బులు జమ అవుతుందా అని ఆరా తీసారు. రైతుల ల్యాండ్ లేవలింగ్ వల్ల పంటలకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల పెంచేందుకు బెడ్లను పరిశీలించారు. సకాలంలో మొక్కలు పెరిగితేనే వచ్చే వానకాలం సీజన్‌లో మొక్కలు నాటేందుకు త్వరగా పెరుగుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

మైసమ్మ దేవాలయ టెంకాయల వేలం

నవాబ్‌పేట : మండల పరిధిలోని కాకర్లపాడు గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో వచ్చే సంవత్సరం పాటు ముందస్తుగా కొబ్బరికాయల వేలం రూ.31 లక్షల 83 వేలకు వేలం పాటలో అదే గ్రామానికి చెందిన వ్యక్తి కాకర్లపహాడ్ పాశం వెంకటేష్ దక్కించుకున్నారు. దీంతోపాటు రూ.1,40,700, రూ.5,67,000లకు పూజా సామాగ్రి, పూల దండలు వేలంలో పాల్గొని దక్కించుకున్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి నర్సింహులు తెలిపారు. ఒకవేళ నిబంధనలు పాటించని యెడల కమిటీ నిర్దేశించిన నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

జోగులాంబ-గద్వాల

గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com

ఇంటర్మీడియట్ పరీక్షా .. కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రారంభమైన సందర్భంగా జిల్లా కేంద్రంలోని జ్ఞాన ప్రభ, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఎస్పీ టీ శ్రీనివాసరావు బుధవారం సందర్శించారు. అందులో భాగంగానే ఆయా కేంద్రాలలో పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు తదితర అంశాలను పరీక్షా కేంద్రాల నిర్వాహకులు ఎస్పీకి వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద విధులలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి భద్రత ఏర్పాట్లు, పరీక్షా అనంతరం ఎస్కార్ట్ విష యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భనలో డీఎస్పీ వై. మోగిలయ్య, సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, గద్వాల్ సీఐ టీ.శ్రీను, గద్వాల్ టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముస్సిపాలిటీ మాస్టర్ ప్లాన్.. సమగ్ర డెటాను త్వరగా సమర్పించాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల్ మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు సమగ్ర డేటాను త్వరితగతిన సమర్పించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ సమావేశం హాల్‌లో టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌శాఖ హైదరాబాద్ రీజినల్ డైరెక్టర్ నరసింహారెడ్డితో కలిసి సంబంధిత అధికారులకు మాస్టర్ ప్లాన్ ప్రతిపాదనల రూపకల్పనపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గద్వాల్ మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా డ్రోన్ సర్వే ద్వారా సమగ్ర సమాచారం సేకరించినట్లు తెలిపారు.నివాస ప్రాంతాలు, పారిశ్రామిక వృద్ధి, వాణిజ్య అభివృద్ధి జరగబోయే ప్రాంతాలను గుర్తించడం జరిగేలా ప్రణాళిక రూపొంది ంచనున్నట్లు పేర్కొన్నారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ ప్లానింగ్, ఆరోగ్యనీటి వనరుల నిర్వహణ, పరిశ్రమల స్థాపన తదితర అంశాలకు సంబంధించిన సమాచారం సంబంధిత శాఖల నుండి సేకరించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రస్తుత అభివృద్ధి ప్రాజెక్టులు, భవిష్యత్ ప్రణాళికలకు అవసరమైన సమగ్ర డేటాను సమర్పించాలని ఆదేశించారు. బేస్ మ్యాప్ రూపొందించి, సంబంధిత శాఖల ద్వారా అవసరమైన వివరాలను సేకరించి, పరిశీలన అనంతరం స్టడీ మ్యాప్స్ తయారీ చేయనున్నట్లు తెలిపారు. తదనంతరం సంబంధిత శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించి, మాస్టర్ ప్లాన్‌ను రూపొందించి ప్రభుత్వ ఆమోదం కోసం ప్రతిపాదించనున్నట్లు తెలిపారు. ఆమోదిత మాస్టర్ ప్లాన్‌ను ప్రచురించి, ప్రజల అభిప్రాయాలు, అభ్యంతరాలు, సూచనలు స్వీకరించిన అనంతరం తుది ప్రణాళికను ఖరారు చేసి అమలుకు తీసుకువెళ్లేలా చర్యలు చేపడతామని తెలిపారు. అంతకుముందు మాస్టర్ ప్లాన్ కు సంబంధించి వివరణాత్మక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివిధ శాఖలు అందించాల్సిన సమాచారం, ఆయా శాఖల బాధ్యతలు, అనుకరించాల్సిన విధులు, ముఖ్య అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,గద్వాల్ మున్సిపల్ కమిషనర్ దశరథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన .. కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా సెక్రెటరీ



నవతెలంగాణ - గట్టు

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆఫీస్‌లో అడిషనల్ కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ భూ సమస్యపై వచ్చిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని, సమస్యపై పరిష్కారం చూపే విధంగా కృషి చేయాలని కోరుతూ పల్లె గ్రామాలలో నుంచి ఎంతోమంది రైతులు భూ సమస్యలపై ఇప్పటికీ చాలా మంది భూ సమస్యలపై ఇబ్బందులు పడుతున్నారన్నారు. అయితే సమస్యలు పరిష్కారం చూపే విధంగా కృషి చేయాలని వచ్చిన ప్రతి రైతును ఆదరించి తమ భూ సమస్య పరిష్కారం వైపు మార్గం చూపే విధంగా కృషి చేయాలని కోరారు. జిల్లాలోని కొన్ని గ్రామాలలో ప్రజలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా ఇచ్చిన భూముల్లో నిజమైన పట్టాదారులకు న్యాయం జరగడం లేదని, అసైన్మెంట్ కమిటీలో ఇచ్చిన పట్టాదారులకు ఇప్పటికి చాలా గ్రామాల్లో ఇబ్బందులు పడుతున్నారని, కమిటీ ద్వారా ఇచ్చిన పట్టాను పరిశీలించి ప్రతి రైతుకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఎంతోమంది వ్యవసాయ పనులు వదులుకొని ఆఫీసులా చుట్టూ తిరుగుతున్న భూ సమస్యలపై పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిజమైన పట్టాదారులకు న్యాయం సమకూర్చే విధంగా తోడ్పడాలని అడిషనల్ కలెక్టర్‌కు తెలిపారు. జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ జనరల్ సెక్రెటరీ శీను , గట్టు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ సమగ్ర సేవా కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని పెంచికలపాడు గ్రామంలో భవిష్య భారత్ ఎల్ టీ ఐ మిలిటరీ వారి సహకారంతో సీఎస్ఆర్‌సీ సమగ్ర సేవ కేంద్రాన్ని డీపీఎం ఆనంద్ బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెంచికలపాడు గ్రామంలో కమ్యూనిటీ సర్వీస్ కం రీసెర్చ్ సెంటర్ గ్రామంలో ప్రజ లందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో రైతులకు వివిధ పంటల పై అవగాహన కల్పించడానికి రైతులతో సమావేశం కావడానికి ఆన్‌లైన్ సేవలను గ్రామంలో వినియోగించుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లఫ్లీ వుడ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, హరి, ప్రోగ్రాం సపోర్ట్ ఆఫీసర్, మునిస్వామి, ఫార్మసిస్ట్ జిలాని, సీఓ హలీం పాష, వీడీసీ కమిటీ సభ్యులు విజయమ్మ, ఇందిరా, సుజాత, మాజీ ఉప సర్పంచ్ ఆంజనేయులు, నెంబర్ వడ్ల వీరేష్, బసప్ప, వెంకటేష్, హనుమంతు, బజరన్న, దర్వేషల్లి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీసు కుటుంబానికి కార్పస్ ఫండ్, ఫ్లాగ్ ఫండ్ చెక్ లను జిల్లా ఎస్పీ టీ శ్రీనివాసరావు బుధవారం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు కార్పస్ ఫండ్ క్రింద రూ.50,000 చెక్ ను, ఫ్లాగ్ ఫండ్ క్రింద రూ.10,000 చెక్‌ను ఎస్పీ అందజేశారు. జిల్లా పరిధిలోని కేటీదొడ్డి పోలీస్ స్టేషన్‌లో మహిళ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుమారీ శ్రావణి గత సంవత్సరం సెప్టెంబరు నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి తల్లీదండ్రులు ఇంద్రమ్మ, ఈశ్వరయకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను తెలుసుకొని మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణించిన పోలీస్ కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. బాధిత కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ. ఓ సతీష్, సూపరింటెండెంట్ నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలి : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

మున్సిపాలిటీలో ప్రతి అధికారి పూర్తి బాధ్యతతో సమర్ధవంతంగా విధులను నిర్వర్తించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డితో కలిసి మున్సి పాల్టీ పని తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. మున్సిపాలిటీలో సిబ్బంది, అధికారుల విధులు, పారిశుధ్యం, ఇంటింటి చెత్త సేకరణ, వాహనాల స్థితి, ట్రేడ్ లైసెన్సులు, ఆదాయ వనరులు, భవన అనుమతులు, షాపులు, ప్లాట్స్, ఆస్తిపన్ను వసూళ్లు, యంత్రాలు, తదితర అంశాలపై సమీక్షించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గద్వాల పట్టణంలో పారిశుధ్య నిర్వహణ మరింత మెరుగ్గా అమలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది హాజరును పూర్తిగా పారదర్శకంగా నిర్వహించేందుకు బయోమెట్రిక్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. మున్సిపల్ వాహనాలకు జీ.పీ.ఎస్.ట్రాకర్ ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు ఆ వాహనాల మూమెంట్‌ను గమనించాలని అన్నారు. ప్రతి రోజు చెత్త సేకరణ ఉదయం 5 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 2 గంటల నుంచి 5 గంటల వరకు రెండుసార్లు సేకరించాలన్నారు. పార్కులను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రత్యేకంగా సంఘాల పార్క్ వద్ద పారిశుధ్య కార్మికులను నియమించి, అన్ని సౌకర్యాలను మెరుగు పరచాలని సూచించారు. వీధిదీపాలు నిరంతరం పని చేసేలా చర్యలు తీసుకోవాలని, లోపాలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో నిర్దేశిత లక్ష్యం మేరకు వంద శాతం ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు చేయాలని అన్నారు. ఐడీఎస్ఎంటీ స్మాల్, మీడియం టౌన్ల సమగ్ర అభివృద్ధికి ప్రొపోజల్ సిద్ధం చేసి, పట్టణ ఆదాయ వనరులను పెంచే విధంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన స్థలాలలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని, వాటిని సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీలకు వచ్చే ఆదాయాలను పక్కాగా నిర్వహించి, అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, మున్సిపాలిటీలో అవినీతికి తావు లేకుండా గద్వాల్ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పారిశుధ్యం,మౌలిక సదుపాయాల మెరుగుదల అత్యంత అవసరమని పేర్కొంటూ, మున్సిపల్ కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు జీపీఎస్ ట్రాకింగ్, బయోమెట్రిక్ హాజరు, వంద శాతం ఆస్తిపన్ను వసూలు వంటి చర్యలను క్రమబద్ధంగా అమలు చేయాలని సూచించారు. జననం,మరణ తదితర సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను ప్రజలకు ఎలాంటి అవాంతరాలు లేకుండ అందించాల్సిందిగా సూచించారు. మున్సిపాలిటీలో కీలక పదవులకు బాధ్యత లేని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించకుండా,ముఖ్యమైన బాధ్యతలు రెగ్యులర్ ఉద్యోగులకే అప్పగించాలని అన్నారు. అభివృద్ధి పనులకు కేటాయించిన బడ్జెట్‌ను సమర్థవంతంగా ఉపయోగించి గద్వాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పార్కులు, వీధిదీపాలు, నీటి సరఫరా,షాప్స్, డ్రైనేజీ, తదితర పనులను వేగవంతంగా పూర్తి చేసి పట్టణ వాసులకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ ఆదాయం పెంపొందించేందుకు నిర్మించిన కమర్షియల్ షాపులు, కలెక్టర్ కార్యాలయం ఎదురుగా గల లేఔట్‌లో ఉన్న 33 ప్లాట్ల విషయమై ఈ సందర్భంగా చర్చించారు.అనంతరం కలెక్టర్, శాసన సభ్యులు

మున్సిపల్ వాహ నాలు ట్రాక్టర్లు, స్వీపింగ్ మెషిన్లు తదితర యంత్రాలను పరిశీలించడం జరిగినది. ఈ సమావేశంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి మరియు అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, మున్సిపల్ ఏఈ గోపాల్, మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నరకయాతన

- అధ్వానంగా బీటీ రోడ్లు
- ప్రమాదాలకు నిలయంగా రోడ్లు
- ఇబ్బందుల్లో ప్రయాణికులు, ప్రజలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని రోడ్లు రోజురోజుకు అధ్వానంగా మారుతున్నాయి. దీంతో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు, వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. పలు సందర్భాల్లో పలు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు పోయే పరిస్థితి నెలకొంది. గట్టు మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి మండల కేంద్రానికి, గద్వాల జిల్లా కేంద్రానికి ప్రతి రోజు ఈ రోడ్లతో నరకయాతన పడా ల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మండల ప్రజలు వాపో తున్నారు. మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి ప్రతిరోజు బ్యాంకులు, తహసీల్దార్ , ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, ప్రభుత్వ ఆస్పత్రికి తదితర సొంత పనుల నిమిత్తం వివిధ గ్రామాల నుంచి మండల కేంద్రానికి, జిల్లా కేంద్రానికి ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు. రోజు రోజుకు రోడ్లు మాత్రం అధ్వానంగా మారాయి. అంతేకాకుండా మండల కేంద్రం నుంచి ప్రజలు ఎంతోమంది వెళ్తుంటారు. వివిధ గ్రామాల నుంచి వివిధ పట్టణాలకు సొంత పనుల నిమిత్తం రాయచూరు, గద్వాల్ , అయిజ , కర్నూల్, మహ బూబ్ నగర్ తదితర ప్రాంతా లకు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. గత పది సంవత్సరాల నుంచి రోడ్లు అధ్వానంగా మారాయి. ఒకవేళ అత్యవసర సమయం వస్తే ఒక్కోసారి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతోంది.10 నిమిషాల్లో వెళ్లే దారి కూడా గంటల కొద్ది సమయం పడుతుందని మండల ప్రజలు అంటున్నారు. కనీసం కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గట్టు ప్రాంతంలోని రోడ్లు బాగు చేయాలని గట్టు మండల ప్రజలు కోరుతున్నారు. ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు గుంతలు గుంతలుగా మారాయి. దీనికి తోడు భరతమాల్ రోడ్డు పనులు జరుగుతున్న వాటి వల్ల రోజుకు 100కుపైన టిప్పర్లు వాహనాలు తిరుగుతున్నాయి. దీంతో రోడ్లు మరి అధ్వానంగా మారుతున్నాయి. సంబంధిత అధికారులు కనీసం ఒక్కసారి కూడా రోడ్లు పరిశీలించి రోడ్లు వేయాలని ఆలోచన కూడా లేకపోవడం శోచనీయమని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. గట్టు మండలంలోని 27 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటి నుంచి మండల కేంద్రానికి రావాలంటే రోడ్లు బాగోలేక పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న పరిస్థితి. అదేవిధంగా సొంత పనుల నిమిత్తం మండల కేంద్రంకు రావాలంటే గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన రోడ్లు బాగు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ వీ నరసింహ, ప్రయాణికులు కోరుతున్నారు.

నిందితులకు జైలు శిక్ష : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా ప్రభుత్వా ప్రాపర్టీని ధ్వంసం చేసిన కేసులో తొమ్మిది మంది నిందితులకు నెలరోజుల జైలు శిక్షా, ఒక్కొక్కరికీ రూ.1000ల జరిమానా విధిస్తూ 1ఏడీజే కోర్టు జడ్జీ మహబూబ్ నగర్ బుధవారం తీర్పును వెల్లడించారు.

కేసు వివరాలు..

తేది:07.11.2017 నాడు జిల్లా మార్కెట్ అధికారి ఎస్. పుష్పమ్మ గద్వాల్‌టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి అదే రోజు రోజువారీ విధులను నిర్వహిస్తుండగా మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో దాదాపు 20 నుంచి 30 వరకు రైతులు వేరు శనగ కాయకు ధరలు తక్కువగా వచ్చినదని తన పై వాగ్వివాదం చేసి కార్యాలయంలో ఉన్న ఫర్నీచర్, గ్లాస్ అద్దంలు, కిటికీ అద్దాలు, తలుపులు, మెయిన్ డోర్ గ్లాస్ అద్దాలు, కంప్యూటర్, కార్యదర్శి మెయిన్ డోరు అద్దాలు, మైక్ సెట్, బీరువా లు, పూల కుండీలు తదితర ఫర్నిచర్ ధ్వంసం చేసి తమ విధులకు ఆటంకపరిచారని, అట్టి రైతులలో కొందరి పేర్లు పింజరి గోకారీ, బోయ సవారన్న , మరి కొందరు అనీ అట్టి వారి పై చట్టపరమైన చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసింది. దీంతో గద్వాల్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని , అనంతరం విచారణ చేపట్టిన అప్పటి ఏఎస్ఐ రాఘవులు, ఎస్ఐ శ్రీనివాస్ చేపట్టిన విచారణలో ప్రధానంగా 9 మంది నిందితులు దాడీ చేసినట్లు తేలడంతో నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. తదుపరిపరిశోధన పూర్తిచేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ఎస్పీ టీ శ్రీనివాసరావు ఆదేశానుసారం డీఎస్పీ వై. మోగిలయ్య సూచనలతో మహబూబ్ నగర కోర్టులో కేసు ట్రయల్ సమయంలో గద్వాల్ సీఐ టీ శ్రీను, టౌన్ ఎస్ఐ కళ్యాణ్ కుమార్‌లు కోర్టులో సాక్ష్యం చెప్పే విధంగా సాక్షులను మోటివేట్ చేశారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు 1ఏడీజే మహబూబ్ నగర్ కోర్టులో కేసు విచారణ జరిగింది. బుధవారం 1ఏడీజే మహబూబ్ నగర్ కోర్టు జడ్జీ కళ్యాణ్ చక్రవర్తి ఇరువురి వాదనలు విన్న తర్వాత నేరస్థులపై నేరం రుజువైనందున నిందితులు ఏ-1 పింజరి గోకారి తండ్రి దౌలన్న, వయసు -45 సంవత్సరాలు, గ్రామం మన్నాపురం, ధరూర్ మండలం. ఏ-2 వీణ మహబూబ్ తండ్రి ఎండీ అలీ సాబ్, వయసు - 29 సంవత్సరాలు. మన్నాపురం గ్రామం, ధరూర్ మండలం. ఏ-3 గుడిసె సవారన్న తండ్రి నడిపి సవారన్న , వయసు - 36 సంవత్సరాలు, పారుచర్ల గ్రామం, ధరూర్ మండలం.ఏ-4 కుర్వ బీముడు తండ్రి కేశన్న, వయసు -48 సంవత్సరాలు, మన్నపురం గ్రామం, ధరూర్ మండలం. ఏ-5-వీణ, మైబు తండ్రి వీణ నబీ సాబ్, వయసు -45, మన్నపుర గ్రామం, ధరూర్ మండలం. ఏ-6 వీణ ఖాజా హుస్సేన్ తండ్రి ఎండీ ఖాసిం సాబ్, వయసు - 28, మన్నా పురం గ్రామం, ధరూర్ మండలం. ఏ-7 నరేష్ తండ్రి నర్సింహులు , వయసు -30 సంవత్సరాలు, మన్నాపురం గ్రామం, ధరూర్.ఏ-8 గోవిందు తండ్రి దరెన్న, వయసు 30 సంవత్సరాలు,గ్రామం మన్నాపురం, ధరూర్ మండలం. ఏ-9 మధ్యలబండ వెంకటేష్ తండ్రి సవరన్న, వయసు -35 , మన్నాపురం ధరూర్(అందరి వృత్తి వ్యవసాయం)ల కు 427 ఐపీసీ 3పీడీపీపీ యాక్ట్ కింద నెల జైలు శిక్ష , ఒక్కొక్కరికీ రూ.1000ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. నేరస్థులకు జైలు శిక్ష పడడానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్ రెడ్డి, కోర్టు లైజనింగ్ ఏ . ఎస్సై నర్సింహులు సహకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కేసు ఇన్వెస్టిగేషన్ అధి కారి అప్పటి గద్వాల్ టౌన్ ఏ.ఎస్సై రాఘవులు, ఎస్సై లు. టి.శ్రీనివాస్, సత్యనా రాయణ ప్రస్తుత ఎస్సై కళ్యాణ్ కుమార్ లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్‌రెడ్డి,కోర్టులైజనింగ్ ఏఎస్సై కె .నర్సింహులు లను ఎస్పీ అభినందించారు.

పొలాలకు నీరందించాలని రైతుల రాస్తారోకో, ధర్నా



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా నెట్టెంపాడు ప్రాజెక్టు కింద ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి 104 ప్యాకేజీ ఉన్న కొండాపురం, వెంకటాపురం, ఈర్ల బండ, గువ్వల దీన్నే, కుచినెర్ల గ్రామానికి చెందిన 40 మంది రైతులు పంట పొలాలకు సాగు నీరందించాలని కోరుతూ ధరూర్ మండలం అల్లపాడు సబ్ స్టేషన్ ముందు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. అనంతరం, జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ సాగునీరందక తమ పంటలు ఎండుతున్నాయని ఇంకా నాలుగు తడులు నీరు అందిస్తే తప్పా పంటలు పండవని, ప్రభుత్వం ఇప్పటికే వారబందీ పద్ధతి లో సాగునీ రంది స్తుందన్నారు. కొంతమంది రైతు లు కాలువపై మోటర్లు బిగించుకొని నీటిని వాడు కోవడంతో నీరు ముందుకు వెళ్లక ముందుకున్న రైతులకు సాగునీరు అందక వారి పంటలు ఎండుతున్నాయని వాపోయారు. 50 నుంచి 80 ఎకరాల మధ్య రైతులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



నవ తెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ వారి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను సంస్థ మేనేజర్ పురుషోత్తంరావు చేతుల మీదుగా ప్రారంభించారు అనంతరం ఈ సమావేశంలో జె పురుషోత్తం రావు మాట్లాడుతూ అన్ని వ్యాధులకు కారణం అపరిశుభ్రమైన నీరు అంతే కాకుండా నీటిలో ఫ్లోరిన్ శాతం అత్యధికంగా ఉంటే ఫ్లోరోసిస్ అనే వ్యాధితో బాధపడి శారీరక వికలాంగులుగా మిగిలి దుర్భలమైన జీవితాన్ని గడుపుతున్నారు మన శరీరంలో జరిగే ప్రతి జీవక్రియకు కూడా నీరు అత్యంత ఆవశ్యకం. పరిశుభ్రమైన నీరు తాగినప్పుడే ఆరోగ్యంగా ఉంటాం. ఆరోగ్యంగా ఉన్న బాల బాలికలే తరగతి గది లో జరిగే పాఠ్యాం శాలను అవలీలగా అర్థం చేసుకోగలరని తెలిపారు. ప్రతి విద్యార్థినీ వాటర్ ప్లాంట్ వినియో గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోని పాఠశాల ఉపాధ్యాయ వెంకటేశ్వర్లు, రఘు , నవీన్ , బలిగేర నల్లారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరగిద్దలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్



నవ తెలంగాణ - గట్టు

తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లకు బుధవారం నాడు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశానుసారం గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో కుమ్మరి సుజాత అనే మహిళ ఇంటికి హౌసింగ్ ఏఈ ఆధ్వర్యంలో మార్కింగ్ వేశారు అనం తరం పీ ఎ సీ ఎస్ చైర్మన్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలకు ఇండ్లు నిర్మిస్తుందని అన్నారు. పెట్రోల్. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చెన్న య్య, చైర్మన్ వెంక టేష్,అధికారులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పార్థీవ దేహానికి ఘన నివాళి



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కేటీదొడ్డి మండలంలోని పాగుంట గ్రామానికి చెందిన చంద్రప్ప అలియాస్ చంద్రశేఖర్‌రెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. . ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుం బ సభ్యులను పరామర్శిం చారు. ఈ కార్యక్ర మంలో మన్నాపురం మాజీ సర్పంచ్ మహబూబ్, నవీన్ కుమార్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.